ఆంధ్రభూమి వినోదవార్షికోత్సవ సంచిక
ఆదివారం 10-10-1971

వాన వెలిసింది

జ్ఞాలు వారే అపమి చందుడ మనను
మసక వెన్నెట్లో కనిపించని లోకాలలో తెలిపోతూ. లాన్‌లో దంతరిగా నిలచి ఉన్నాడు మోహన్ అతన మనసు అతనిలో లేదు. అది ఏకాంతం అభిలషించనూ గతంలోకి దూసుకుపోయింది గురి చూసి విసిరిన రాయిలా. నిర్మలమైన మనోజలది గతం ఆలోచనతో అలజడులోలమైంది. చలితం అనని కళ్ళల్లో రెండు ముత్యాలా మెరిసే నీరబొట్టు గొంతు ఎవరో పలేసిన నట్టయింది బహుశా హాస్టాలతో గొంతు నులిపేసినుంటుంది

"వెన్నెల అందమంతా మీ కొరకే అనుభవిస్తున్నారా? ఎంత స్వార్థపరులు"

లోక నడచింది

* * *

1959 డైరీ నియగానే జారిపడింది చిన్న సైజు ఫోటో. కిందపడ్డ ఫోటో అందుకొని కళ్ళకు వనిలిపించింది శ్యామల ఫోటోలో యువతి అందమయినది కాక పోయినా అమె కళ్ళలో అదో విధమైన ఆకర్షణ. ఎప్పుడూ నవ్వుతున్నట్టుండే పెదవులపై ఏదో అందం

వెనక్కు తిప్పగానే కళ్ళజడ్డాయి అక్షరాలు కొన్ని "నాకు మారుగా నీలవగలవా మోహన్‌కు.

ప్రవీణ

ప్రవీణ! ఎంతమంచి పేరు. డైరీ బాగితాలు తిప్పింది శ్యామల మనసు
1-12-1968

"వీణ కనిపించింది. నీలిరంగు చీర కటుకొంది వాకారంగంలో హాయం

కథానిక

అవరంజి బొమ్మలా మెరసిపోతున్న శ్యామల చమత్కారంగా అడిగింది మోహన్ వెనకాల నిల్చొని.

మోహన్ ఉలిక్కిపడ్డాడు జ్ఞాపకాల స్థానే క్రోధం అవరించింది. తెల్లని కళ్ళు దీపకళికల్లా తయారైనాయి. అహం అతని నాలుకపైన ఇష్టం వచ్చినట్లు నాట్యం మాడింది,

"శ్యామలా: నిన్నెవరు పిలిచారని వచ్చావిక్కడికి:" వెల వెల బోయింది శ్యామల. ఇందు పదవం సూర్యుని ఎదుట పడ్డట్టు

"నన్ను.....నన్ను ఒకరు రమ్మన్నారా: నేను మీ అర్ధాంగిని" "నీ తెలివి తేటలకి వాచ్చాతుర్యానికి సంతోషం. కానీ ఇది గుర్తుంచుకో నువ్వు నా అర్ధాంగివి కాని మానసికంగా నా కెన్నడూ చేరువ కాలేవు. కానివను నన్ను బాధపెట్టి నువ్వు బాధపడకు" మోహన్ మరి తిరిగి చూడకుండా వీనరుగా వీధిలోకినడిచాడు. కుర్చీని పట్టుకొని నించున్న శ్యామల కెక్కిస శిలయైపోయింది. ఆమెకు తెలియకుండానే వయస వయస్సులు వర్షించ సాగాయి. పెళ్ళై మూడు నెలలైంది కాని కనీసం ఒకవాడయినా మనిషిగా ప్రవరించి మనసు విప్పి మాట్లాడలేదు. మోహన్ అతను ఏకాంతం కోరుతున్నాడని ఆమెకు తెలుసు కానీ తన మనస్సు నెలా ఏకాంతంలో సమాధి చెయ్యగలదు.

భారంగా నిట్టూర్చి లోనికి నడచింది. ఎంత జోకొట్టినా పడుకోనంటోంది పాడు మనసు ఏకాంతం కోరేవి దెబ్బతిన్న: అతని హృదిలో ఏదో బాధ గూడుకట్టుకొని వుంది అదేమిటోతెలిసే తన శాయశక్తులా అతన్ని మార్చేందుకు ప్రయత్నించ వచ్చు

దృఢ నిశ్చయంతో లేచింది శ్యామల మోహన్ డైరీ వ్రాస్తాడు. బహుశా వాటి వలనైనా అతని వేదన తెలుసుకోవచ్చు. గుండెకు దైర్యం చెప్పి మోహన్ గది కిటికీగనే అరవిల్చి. తనసెలా సుఖపెట్టి గలనో అర్థం కావట్లేదు

అప్పుడప్పుడు పాత్రమే రాసుకొన్న డైరీ వల అనల సంగతంతా గ్రహించ గలిగింది శ్యామల

మదిలో ఏదో ఆలోచన తట్టుకుపని మెరిసింది

* * *

నీలి గగనంలో పొటి పడుతోంది శ్యామల నీలిరంగు జార్జెట్ చీర నీలిరంగు బ్లౌజ్ వేలికి నీలిరాయి ఉంగరం. చేతికి నీలిగాజులు నీలినింగిమధ్య తెల్లమేఘంలా శ్యామల.

మోహన్ ఆఫీసు నుంది వచ్చేసరికి తోటలో కుర్చీలో కుర్చొని "శరత్" నవల చదువుతోంది శ్యామల

"వీణ..... ప్రవీణ" అనుకొన్నాడు మదిలో.

ప్రవీణ జ్ఞాపకాలు కలతలు రేపాయి. ఎంతో అందంగా కనిపించిన శ్యామల మీద కొంచెం కోపం కూడా వచ్చింది

"శ్యామలా" మృదువుగా పిలిచాడు తనుకొరిన మార్పు.....

నెమ్మగిగా నడచి వచ్చింది శ్యామల కదిలి మెయారిలా.

"నీలిమబ్బులా తయారయావేం" కాస్త కోపంగా అడిగాడు

"క్షమించండి నాకు నీలిరంగంటే చాలా ఇష్టం. పెళ్ళంటే మానేస్తాను, ఇప్పుడే డ్రెస్ మార్చుకొని వస్తాను." అతి సౌమ్యంగా జవాబిచ్చింది శ్యామల కదిలిపోతూ

"వద్దు శ్యామలా నాకు నీలిరంగంటే చాలా ఇష్టం అందుకని అడిగానంతే" వెళ్తున్న శ్యామల చెయ్యిపట్టుకొని ఆపాడు

ఆమె చేతిలో
శరత్ రచన
"బడదీదీ"

పాముని చూచినట్టే ఆమె చేతిని వదిలేశాడు.

ఉలిక్కిపడింది శ్యామల
"నీకు శరత్ సాహిత్యమంటే ఇష్టమా"
"అవును చాలా ఇష్టం"
నెమ్మదిగా లోనికి వెళ్ళిపోయాడతను

* * *

ఆ సాయంకాలం తడ్డచీర, తెల్లని బ్లౌజ్, వేసికొని గదిలో కూర్చుని శరత్ నవల 'దేవదాసు' చదువుతోంది శ్యామల, మంచంమీద కూర్చొని ఆమెను చూస్తున్నాడు మోహన్. బయట వర్షం ప్రకృతిని తడపేస్తోంది.

పుస్తకం చదవటం ముగించి కళ్ళు మూసుకొంది శ్యామల

"శ్యామల నువ్వింతకు ముందు దేవదాస్ చదవలేదా?" అనునయంగా అడిగాడు

"ఎందుకు చదవలేదు చాలాసార్లు చదివాను కాని అదంటే నాకు చాలా ఇష్టం అందుకనే వచ్చీ వచ్చీ చదువుతుంటాను"

"నీకు నచ్చిందా?" ఉలిక్కిపడ్డాడు

"అవును నాకు బాగా నచ్చింది"

"ఏముంది శ్యామలా దాంట్లో ప్రేమగా శరత్ ఎంత సమర్థవంతంగా చిత్రించాడో ప్రేమను నరిగ్గా పోషించలేక పోయాడు

చిన్నప్పటినుండికలిసిమెలిగిన పార్వతీ దేవదాసులలో ప్రేమ ఎలా ఉదయించిందో? తరువాతతరంతా ప్రేమికుల కథ మూలే కాని ఈ మొదటిదే అర్థం కాదు"

"ఎందుకు ఉదయించకూడదు భారతీయ సాంప్రదాయం ప్రకారం ఆలోచించండి బాల్యాకర్షలు ఒకరికొకరు పూర్తిగా అవరచితులు బాళ్ళలో ప్రేమ ఉదయించదా? చిన్నప్పటినుండి ఒకరి నొకరు అర్థంచేసుకొంటూ వస్తున్న ఏ వ్యక్తులోనైనా ప్రేమ ఉండదంటే నేనమ్మను ఆ ప్రేమ ఎలాంటిదైనా కావచ్చు ప్రేమంటే ఆదోరకం బలహీనత అదోరకం మానసికానుభూతి ప్రేమను ఎవరూ చంపెయ్యలేరు. ఇవి నా అభిప్రాయాలంతే"

"నవ్వోరత్నాసివి శ్యామలా: నిన్ను అనవసరంగా పొగుడుతుంటే వాణ్ణి నన్ను క్షమించు" అన్నాడతను.

"పీవసను కానందం కలిగించడం కంటే నా కింకేం అక్కర్లేదు. మీభార్యగా మీకదు చేకూర్చగలిగితే చాలు నా జన్మ ధన్యమవుతుంది." అంది బయటకు చూస్తూ దైన్యంగా వర్షం తగ్గిపోయి, పేమూలు చెదిరిపోయి వెన్నెల వెలుగుతోంది.

"కష్టపెట్టాను క్షమించు శ్యామలా" వచ్చి ఆమె భుజాల మీద చేతులేసి నిల్చున్నాడతను శ్యామల మెల్లగా అతని వైపు తిరిగింది

ఒకరి కళ్ళల్లో ఒకరు తమ ప్రతిబింబాల్ని చూస్తూ నిల్చుండి పోయారు.

శరణాగతి

ఈ శరణాగత పొందిన జీవుడు సహజముగా పొందుచున్నాడు. శ్రీవైష్ణవ పదంబు జేరుటకు నైవేయు చింతతో దగుదగు చున్నవాడు కావున భక్తి యోగమున వ్యవహరించు చున్నవాడైనాడు కావున అతనికి స్వభావసిద్ధముగా కర్మకౌశలములభించుచు ఇందుసిమి తం చింత పడవలసిన దేమీ లేదు. సాధక బాధకాలేమైనా ఉన్న అవి శరణాగతి స్థాయిని పొందుటలోనే తటస్థపడునుగాని

పులిజాల హనుమంతరావు

మిగతా ఈ ధైర్య స్థయిర్యములు, కర్మ కౌశలము. ఎన్నియో నిదులు అటంటక అవే శరణాగతిని పొందిన భక్తునికి అతనికి తెలియకుండానే అని వచ్చి అతనిని ఆశ్రయించుకొని యుండును.

ఈ శరణాగతిని పొందుటకు ముందు ఈ జగత్తు యావత్తు ఈశ్వర ప్రేరణ వలనే నడచు చున్నదనియు అవి అజ్ఞ లేనిది ఆకు కూడ కదలదన్న విశ్వాసము ఏర్పడవలసి యుండును. భక్తుడి భావమును ఎంతవరకు విశ్వసించు భక్తిని చెప్పు మతములే పెక్కు. నంత మతము కూడ భక్తిని చెప్పుచున్నది భక్తికి దీనత్వము అధీనత్వము రెండు ప్రధానమైన గుణములు. తనను దీనాతి దీనునిగాను. హీనునిగాను వ్యర్థునిగాను తుచ్ఛునిగాను, మిక్కిలి బలహీనునిగా భావించి ఆ భావములతో జీవితమున వ్యవహరించుటను దీనత్వమనిపించును. "ఎందరో మహానుభావులందరికి వందనము"లని త్యాగరాజులవారు. నంతి కబీరు గారు "అందరిలో నేనె చెడ అందరు బాగున్న ఉతములు" (కబీర్ సబ్ తరహమ్ బురె. హమ్ తె భల సబ్‌కోయ్!) అని ఈ దీనత్వము వ్యవహార సరళిలో నెట్లు ఇతరులతో మెలగవలసి యుండునో నెలవిచ్చి యున్నారు తనను తనసర్వస్వముతో తాను ఆరాధించు పరమ పురుషునకు సమర్పించుకొనుటను, అధీనత్వమందురు. దీనిని శరణాగతి ప్రపత్తియని కూడ అందురు అహంకారము పూర్తిగా వర్జించబడనిగాని ఈశరణాగతిని పొందలేదు తన శరీరమున తను నేను అను దేహ్రమున వ్యవహరించుట నహంకారమందురు శరణాగతిని పొందిన భక్తునకు నేను, నాది అను భావము మిగిలియుండదు అతయు తన వ్రాయదెన పరమ పురుషుని ప్రధానపని భావించును. భక్తుడు బతికి యున్నంతకాలము ఆ మహాపూరము నుండి పనిచేయవలసిన ఇది అంతయు పూర్తమైనన్న శ్రద్ధతో వ్యవహరించవలసి యుండును ఈ ప్రపంచము నంతయు క్షేత్రముగా గల ఉద్దేశ్యం పార్థివ కిడుపయోగించుకోవలసియుండును. అందుకు తగు నేర్పు ప్రావీణ్యముతో వ్యవహరించవలసి యుండును. నేను నీచుడను, అధమాధముడను అను భావములతో వ్యవహరించు వాడికి ఇది సౌర్యమా: నిజమే ఇది కష్టమే, ఐనను అధమాధముడను, నీచుడను అనుభావముతోపాటు, తాను తను విశ్వసించునట్టి ఆ పరమ పురుషుని శరణాగతిని పొందినానని, ఆ సర్వసమర్థుని రక్షణహ నము తనపైన కలదన్న గొప్ప ధైర్యమును, రాజ రాజులు పొందలేని స్థయిర్యమును చున్నాడు ఎంతవరకు ఇట్టి పరిజ్ఞలో నెగుచున్నాడనునది భక్తుని శరణాగతి యొక్క స్థాయిని పరీక్షించు ఒరిపిడి రాయి. కొలదిపాటి నిందగలిగినా. అవమానకలిగినా, వ్యాధి బాధలకు గురిచేయబడినా వెంటనే విరహ్వాలు లేపోవు జీవులు భక్తులలో జేరరు.

"ఈశ్వరః సర్వభూతానాం,..... భ్రామయన్సర్వ భూతాని యంత్రారూఢాని మాయయా" అను వాక్యములవెనుకటి వారలకు విశ్వాసము కలుగ లేదనియే చెప్పవలయును సర్వధర్మములను పరిత్యజించి. శరణాగతిని పొందుటకు పూర్వం ఇది మొదటి మెటని తెలిసి యుండియు దానిని విశ్వసించలేక పోవుచున్నారనియే అనుకోవలసి యుండును. భక్తిలో ఉన్నతోన్నత సాయి నందుకున్న మహానుభావులలో ఈ భావ మేవిదముగా ప్రకాశితమైనదో తెలుసుకుందుము గాక!

భక్త మీరాబాయి ఒక కీరనలో ఈ విధముగా తనకు జరిగిన సంఘటనలను ఉదహరించినది.

"సాంప్ టపారా రాణాజీ భేజియా.
ధ్యో మేడ్ తజిగల్‌దార్:
"హంస్ హంస్ మీరా కంఠ్‌లగాయ,
యో తా మహారె నౌనర్‌హార్:
విష్ కా ప్యామె రాణాజీ మేలియా
ధ్యో మేడ్ తజినె పాయ్:
కర్ చరణామృత్ పీగయా రె గుణ్
గోవింద్ రా గాయ్:

భక్త మీరాబాయికి "రాణాజ" సర్పములతో గల పెట్టెను ఆభరణములని ఆమెవరకు పంపించగా. తెలిసియుండియు ఆమె ఆ పెట్టెను తెరచినది. ఆ పెట్టెను ఆమె తెరవగానె ఆ సర్పములు తొమ్మిది నరముల హారముగా మారిపోయినది. అటులనే ఆ "రాణా" ఈ "మీరా" భక్తుల సత్సంగము చేయుచు తన రాజవంశమునకు అపకీర్తి తెచ్చుచున్నదని ఆమెను చంపుటకు చరణామృతమని మోర విషమును నింపిన పాత్రను పంపినాడు. తెలిసి యుండుయు మీరాబాయి అపూర్వమైన విశ్వాసముతో చరణామృతమని ఇచ్చిన దానిని పరిత్యజించలేదని త్రాగినది. ఆ విషము చరణామృతముగానే మారిపోయినది. విషమును అమృతమును చేయగల హేతువుకు ఇది చక్కని ఉదాహరణము.

ఇక సంత్ కబీర్ సాహెబును గురించి మాతము వారొక శబ్దమును ఇట్టు వ్రాసియున్నారు.

భుజా బాంధి మిలా కర్ డాలియో॥
హ సికోర్పే మాండ్ మహి మారియో॥
హ సి భాగి కొ పీసా మాఇ॥
ఈఅ మారత కొ హదు బలిహారై॥
అపా మెరె ఠాకుర్ తుమారా జోర్॥
కాజి బకిజె హ సి తోర్॥
రె మహావత్ తుము డారుం కాటే॥
ఇసాహి తురావహు ఖాలహు పాటే॥
హ సి నలోరై ధరై దిఅను॥
వాకై రిద్దె బ్రహ్మ భగవాను॥

(మిగతా రేవ పేజీలో)

ఇటు దారిలేదు

అది ప్రపంచంలోని ఒక వింత.....

నలభానికి అందరికీ అది వింతగా కనించక పోవచ్చు. నాకు మటుకు వింతగానేతోచింది నా కేమిటి నా లాంటి వాళ్ళందరికి వింతగానే ఉంటుంది...ఆ వింత ఎమిటి? నూటిగా ప్రశ్నించే వాళ్ళకి జవాబు అంత వింతగా తోచకపోవచ్చు-కేవలం వింతగా ప్రశ్నించేవాళ్ళకే అది వింతగా తోస్తుంది-నాకు. ఉద్యోగం దొరికాక నా ఊరివారితులు
నా సర్వస్వం నీవే.....

ఇలాంటి బాలుగు తెలుగు సినిమా డైలాగులు కూడ ఎంచక్క చెప్పేసుకున్నారు.

ఆమె ధనవంతుల బిడ్డ... కాలేజి అడ్మిషన్ తీసుకుంటే గాని ఆమె చదువుతున్న కాసేమిటో వున్నతల పేరేమిటో తరయదు-క్షమించాలి ఇలా చాలా మంది ఉన్నారు

పక్కన ఈ విషయం అనవసరం ఉమాపతి మంచి ఆశపొదులు నర్మించి ఉన్నాడు: బాళ్ళ నాన్న ఏదో సంబంధం చూసాడు కాని మనవాడు ఆమె చదువుకోలేదని వాళ్ళ బీదవాళ్ళని నిరాకరించాడు. పాపం విజయనిర్మలని చూసిన కళ్ళతో వాళ్ళు మనకగా కనిపించారు.

ఆమెకోసం మమ్మల్ని కూడ మరిచిపోయాడు.

మాకు సంతోషమే అనిపించింది ...

బి. విద్యాసాగర్‌రావు

అదృష్టవంతుడు ప్రేమించబడాడు ఎలాగు ఆమె వాడికి తగిన జోడు

ఒకరోజు అనుకోకుండా తారసిల్లాడు
"కనిపించడం లేదు!" అడిగాను
"మనం ఎలా కనిపిస్తాము వాడికి"
జవాబుగా పహరాజు వళ్ళకిలిన్నుచలికాడు
"నిజమేనా!"
"కాదురా! మిమ్మల్ని రోజు కలుద్దామనుకుంటాను... వెధవది కాలేజికి నెల రోజులు సెలవుపెట్టాడురా అప్పటినించి..." ఏదో నసగలేయాడు.
"విజయ..." ఎలాఉంది.
"....." నవ్వాడు
మేము ముగురం నవ్వాము నవ్వింతరువాత ఆలోచించాము ఎందుకు నవ్వామో నని-అర్థంకాలేదు:
"మీరు పెళ్ళి చేసుకో దలిచారా :"
"అవును..."
"—ఏ వివయంలో నైన ఆమె నిన్ను పెళ్ళి చేసుకోనంటి ఏం చేస్తావు:?"
అమాయకంగా ప్రశ్నించాడు మహారాజు
—ఆ ప్రశ్నలో ఎంతో అర్థం విలువలు ఉన్నాయి
"అలా ఒరగడానికి వీలులేదు:"
"ఎలా చెబుతావు"
"నాకు అత్మ విశ్వాసం ఉంది"
"—అది మంచిదే కాని ఒక వేళ..."
మధ్యలో అందుకున్నాడు "అలా

(మిగతా రేవ పేజీలో)

అద్భుతమైన రుచి
ఒక లక్షణమైతే

బలవర్ధకమైన పోషకత్వం మరొక శ్రేష్టమైన లక్షణం

ఆహా! కరకరలాడిస్తూ తినటం పోషణ పొందటం ఎంత బాగుంటుంది! పార్లే గ్లూకో బిస్కట్లలో పాలు, గోధుమ పంచదారలోని సారం, అత్యధికంగా ప్రోటీన్లు, విటమిన్లూ కూడా ఉన్నాయి.

పార్లే గ్లూకో బిస్కట్లు
ప్రత్యేకించి పిల్లలకు ఎంతో మంచివి

భారతదేశంలో అత్యధికమైన అమ్మకం కలిగిన బిస్కట్లు

everest/4/PP/Tel

గొంతుక బాధ?

సైఫాయిడ్స్ మీ గొంతు బాధను తొలగించి ఉపశమనం కల్గిస్తాయి. మీ నోటిని తాజాపరుస్తాయి.

సైఫాయిడ్స్ పొగ త్రాగినందువల్ల, పాట పాడినందువల్ల లేక మాట్లాడినందువల్ల పొడి ఆరిపోయి నున ఏర్పడిన గొంతుకకు చమ్మదనం కల్గించి ఉపశమనం చేకూర్చుతాయి. మీ గొంతులో గురగుర బయలుదేరినప్పుడల్లా ఒక సైఫాయిడ్‌ను చప్పరించండి. మీ నోరు సరిగా లేకపోతే వల్లదనాన్ని కలించే సైఫాయిడ్‌ను చప్పరించండి. ఎన్నిసార్లైనా ఎప్పుడైనా చప్పరించవచ్చును. సైఫాయిడ్స్ ఇప్పుడు ఎప్పుడూ తాజాగా ఉండేటట్లు అందమైన ప్యాక్‌తో వస్తున్నాయి. వెంట తీసుకుపోవటానికి వీలుగా ఉంటాయి.



మీ గొంతుకకు
సైఫాయిడ్స్ అవసరం
ఒక ప్యాక్ నేడే కొనండి

నికోలస్ తయారు

C.G.J.T.L.

నేడే చూడండి!

ఏకధాటిగా పొగరుతున్న చిత్రం
మదన్‌వీ తా సమర్పించు

బెహరూపియా
(గెటప్‌లర్)

ధీరజ్, స్నేహలత, జూనియర్ మహమూద్, హీరాలాల్, పరియాల్, హెలెన్, మధుమతి ధ్రసీఇరాని.

దర్శకత్వం: రాజేష్‌నంద నంగీతం: ఉషాఖన్న
అశోక్ లిబర్టీ సుధ
హైదరాబాద్ హైదరాబాద్ లాలిబండ
కల్పన నోబుల్
కవాడిగూడ మల్లేపల్లి
నేడు 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30

నేడే చూడండి
జెమిని సమర్పించు
మధుమూవీస్

కళ్యాణమంటపం
(ఈస్ట్‌మన్‌కలర్)
నిర్మాత: దర్శకుడు
వి. మధుసూదనరావు
కాంచన, శోభన్‌బాబు: జగ్గయ్య
అప్సర
లాల్‌దర్వాజ
రోజూ: 2-30, 6-15, 9-30

బాలాజీ-ముషిరాబాదు
నేడే చూడండి
ఉదయం 11-00 ఆట
మొదటిసారి ఉదయం ఆటలు
"మా మంచి అక్కయ్య"
దా:-కాంతారావు, శోభన్‌బాబు, కృష్ణ, నాగభూషణం, కె ఆర్. విజయ రాజశ్రీ

సుదర్శన్
ఎయిర్‌కూల్డ్ హైదరాబాద్
11, 12, 13, 14 తారీఖులు
ఉదయం 11-30 గం.
"అల్లావుద్దీన్ అద్భుతదీపం"
దా: ఎ. నాగేశ్వరరావు, అంజలి, రేలంగి
ఎన్ వి. రంగారావు
శ్రీలకు ప్రత్యేక తరగతి 50 పై

8వ సంయుక్త వారం
పూరి కుటుంబానికి వినోదమిచ్చే చిత్రం
బి. నాగిరెడ్డి సమర్పించు
విజయా ఇంటర్నేషనల్స్
ఘర్ ఘర్ కి కహానీ
ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం నంగీతం
టి. ప్రకాశరావు కల్యాణ్‌జీఆనంద్‌జీ
నవరంగ్ షామ్
హైదరాబాద్ హైదరాబాద్
అజంతా-సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 3-15, 6-30, 9-30
వి. మరిదేశ్వరరావు అండ్ కంపెనీరిలీజ్

అఖరు వారం
14వ సంయుక్తవారం

వెంకటేశ్వ హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30 6-00, 9-30
భాస్కర్- నల్లగొండ రాజశ్రీ- జనగామ లక్ష్మీ- వరంగల్

నేడే చూడండి నేడే చూడండి
రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30,

అమాయకురాలు



అప్సర
(లాల్‌దర్వాజ) హైదరాబాద్

చిత్రభూమి

ఊటీలో రంగుల ఫిలిమ్ ఉత్పత్తి అవకాశాల పరిశీలన

ఉదకమండలంలోనిహిందుస్థాన్ ఫొటో ఫిలిమ్స్ కర్మాగారంలో రంగుల ఫిలిమ్ నిర్మించే అవకాశాలను క్షుణ్ణంగా పరిశీలించడానికి అమెరికాకు చెందిన ఈస్ట్‌మన్‌కొడాక్ కంపెనీ ఉన్నతాధికారులు త్వరలో మనదేశానికి వస్తున్నారు.

పారిశ్రమిక పరిశీలనలు జరిపి ఇదివరకే పూర్తి చేశారు

ప్రస్తుతం ఈ కర్మాగారంలో తెలుపు నలుపు ఫిలిమ్ ఎక్స్‌రే తదితర ఫిల్మ్‌లను ఉత్పత్తి చేస్తున్నారు దీనిని విస్తరించడానికి. రంగుల ఫిలిమ్ ఉత్పత్తికి ఇప్పుడు ప్రయత్నాలు జరుగుతున్నవి సమగ్ర పరిశీలన పూర్తయినాక కోడాక్ కంపెనీవారు ఏమి సహాయం చేయగల్గు లారో నిర్ణయిస్తారు

* * *

దిలీప్‌కుమార్ శోకం

తొలిసారిగా దిలీప్ కుమార్ దిలీప్ కుమార్‌కు గొంతు ఎరువిచ్చారు తపన సిన్హా దర్శకత్వంలో నిర్మాణమవుతున్న "సగినా" చిత్రం కోసం ఈ పాట గత నెలాఖరులో యస్. డి. బర్మన్ దర్శకత్వంలో బొంబాయిలో రికార్డు చేశారు

రామవిజేతా వారి "రామాలయంలో" జగ్గయ్య జమున

చిన్ననాటి స్నేహితులు

డి. వి. యస్ ప్రొడక్షన్స్‌వారి "చిన్ననాటి స్నేహితులు" లో అటువంటి స్నేహితుల జంటలు రెండు ఉన్నాయి కథిత శ్రీనివాస్, శ్రీధర్. రెండు అరణ, రవి ఈ రెండవజంట అనుకోకుండా రైలులో కలుసుకుని కారులో షికారు వెళ్ళి వానలో తడిసి. అమ్మాయి అందాన్ను దాచుకోలేక అబ్బాయి ఆశలను అణచుకోలేక ఒకరికొకరు దేరువై. మూడవ పాటి జననాన్ని తద్వారా కథ పెరగడానికి దోహదం చేస్తారు

మొదటి జంటలోని శ్రీధర్ రెండవ జంటలోని అమ్మాయికి తండ్రి అయినా 'అంకుల్' అని పిలువబడే శ్రీనివాసరావే కథకం అడ్డువేసి కథంతా నడపించి కిషోర్ పాలవుతాడు లేక లేక తనకు కలిగిన సంతానాన్ని అల్లారుముద్దుగా పెంచేసి కొల్పోతాడు. చివరకు వివంమార్చి దుర్మార్గుల రహస్యం తెలుసుకుని నవయౌవనానికి తిరిగి వచ్చిన రవి సహాయంతో వారిని చిత్రగోడ అప్పటికి చేరుకున్న పోలీసులకి వారిని అప్పగించి రవి అరణలను శాశ్వతంగా ఏకం చేసి కథను సుఖాంతం చేస్తాడు

ఈ చిత్రం కథను తోలిన కథతో ఇటీవల కొన్ని చిత్రాలు వచ్చాయి తన ఇందులో సన్నివేశాలను పేటమ్ తులు వినూత్నపోవడం విశేషం

రావు రావు పంచిన శ్రీనివాసరావు పాత్రలో చిత్ర విచారకులు చెప్పుకున్నట్ట కొంత కొత్తదనం ఉన్నది అది ఆ పాత్ర వియస్సుకు సంబంధించినటువంటిది ఆ పాత్రను ఆయన సహజ ధోరణిలో నిర్వహించారు. శ్రీధర్‌గా జగయ్య దుష్టుడుగా రాజనాల, శ్రీనివాసరావు భార్యగా దేవిక ఇతర పాత్రలలో రాజబాబు, అలురామలింగయ్య పాత్రోచితంగా నటించారు

బాలశ్రీ తొలత మోడరన్ గర్లగా తర్వాత విషాదమూర్తిగా. కొదినేపే తని పించినా శోభన్‌బాబు పాత్రలకు న్యాయం చేశారు.

రామానుజాచార్య సంభాషణలు పర్వాలేదు నారాయణరెడ్డి వ్రాసినపాటలలో కాని టి వి రాజు సంగీతంలో కాని విశ్వ కించి చెప్పుకోదగినదేమీలేదు కొల్‌కొత్తా దృశ్యాల చిత్రీకరణబాగున్నది ఛాయా దర్శకుడు లాల్ డి. వి. యస్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి దర్శకుడు విశ్వనాథ్.

"నేనూ మనిషినే"లో కాంచన, గుమ్మడి

ఆఖరు 12 రోజులు
విజయశ్రీ పిక్చర్స్
మన్ మందిర్
(ఈస్ట్‌మన్ కలర్)
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
వహీదారెహమాన్, సంజీవ్‌కుమార్, సుదీష్‌కుమార్, అరుణ ఇరాని.
రామకృష్ణ 35 M.M.
ఎయిర్‌కండిషన్డ్ హైదరాబాద్
రోజూ 3 ఆటలు 3-00, 6-15, 9-30
—సంజీవ్ ఫిలిమ్స్ రిలీజ్

నాగభూషణానికి నేడు విజయవాడలో సన్మానం

ను వనిద్ధ రంగస్థల, సినిమా నటుడు సీ నాగభూషణానికి (ఆదివారంనాడు) నేడు విజయవాడలో విజయవాడ వాణిజ్య మండలి. లయన్స్ క్లబ్. 125 నాటక సంఘాలవారు సన్మానం, కనకాభిషేకం జరుపుతున్నారు మునిసిపాలిటీవారు పౌర సన్మానంకూడా జరుపుతున్నారు. ఉదయం ఆయనను ఊరేగిస్తారు తర్వాత శ్రీనివాస మహల్‌లో వాణిజ్యమండలివారి సన్మాన సభ జరుగుతుంది చలచిత్ర వాణిజ్య మండలి మధ్యాహ్నం విందు చేస్తున్నారు బార్ అసోసియేషన్ లయన్స్ క్లబ్ సన్మానం తర్వాత 4గంటలకు మునిసిపల్ ఆఫీసులో పౌర సన్మానం, 5గంటలకు హనుమంతరాయ గ్రంథాలయంలో బహిరంగ సభ జరుగుతుంది.

'పీట్ కి డోరీ' ఈనెల 15న విడుదల

కె ఎస్. పిక్చర్స్‌వారి "పీట్ కి డోరీ"లో ఒక అమ్మాయి వధిరస్వరూపాన్ని ఒక అబ్బాయి ఆమెను ప్రేమిస్తాడు ఆమె వారో అతనికి తెలియదు కాని విధి వశాత్తు ఒకరోజు వెనుతుపానులో కొండ చిలువ వాతబడకుండా ఆమె ఆ అబ్బాయిని కాపాడుతుంది గొంతు ఎంత మధురమో, మనిషి అంత అందమైనది ఆమె పేరు రాధ. అబ్బాయిపేరు గోవిందా. మధ్యలో బాంకే అనేడుపుడు అమ్మాయి తండ్రికి అప్పుఇచ్చి ఆమె చేతిని ప్రతిఫలంగా ఆశిస్తాడు.

అబ్బాయి తల్లి కొడుకు పెళ్ళి ప్రయత్నం తీర్చడానికి పట్నం వస్తుంది అక్కడ రాయిసాహెబ్ అమ్మాయి రీటా తటస్థపడుతుంది అయినా వేదరికమే అనందపేమే అనంద అయినుంది ఈ చిత్రంలో తనూజ, ఆజయ్‌సాహానీ, బురు, నాజిర్ హుసేన్, జీవన్, లలితపవార్ మొదలగువారు నటించారు. ఈనెల 15వ తేదీనాడు ఇంట నగరాలలో ఐదు థియేటర్లలో విడుదలవుతున్నది.

రహాత్

ప్రతిరోజు ఉదయం 10-30 గం
"మొనగాళ్ళకు మొనగాడు"
దా:-ఎన్ వి. రంగారావు, హరనాథ్
కృష్ణకుమారి,
రేపటి నుండి
"ఆత్మబంధువు"

అప్సర (లాల్ దర్వాజ)
నేడే చూడండి
ఉదయం 11-30 గం.
మా మంచి అక్కయ్య
దా:-కాంతారావు, శోభన్‌బాబు, కృష్ణ, కె ఆర్ విజయ, రాజశ్రీ, పద్మనాభం

ఈ దీపావళి కొరకు ప్రత్యేక రిబేటు
10%
కేథ్రిన్స్
హాండ్లూమ్ గుడ్డలకు
సెప్టెంబర్ 13 నుండి అక్టోబర్ 19 వరకు
Criterion.CO.2630.TE

ప్రతి సంవత్సరం 40 లక్షల డబ్బాలకు పైగా అమ్ముతున్నవి!

భారతదేశంలో ప్రజాదరణ పొందిన సింథెటిక్ ఎనామెల్—

ఎపొక్లైట్

వెంటనే ఆరిపోతుంది.
పళ్ళ తరబడి అద్దంలా మెరుస్తూ ఉంటుంది.
చారలు పడదు.
బ్రష్ గుర్తులు కనపడనీయదు.
ఎండలో కూడా మానిపోని 217 చాయలు.

రంగులు విరిసిన
రంగారు జీవితానికి
ఏపియన్ పెయింట్స్

AIYARS-A.167 TL

మంటపాల "గోల్డన్ రికార్డ్" విడుదలకు అమెరికాలో ఏర్పాట్లు

మంటప కళాకారుడు శ్రీనివాసరావు ఈ నెల 7వ తేదీనాడు విదేశ పర్యటనకు బయలుదేరారు ఆయన పశ్చిమ జర్మనీ, బెల్జియం, అమెరికా, కెనడా, ఫ్రాన్స్ కువైట్ దేశాలను సందర్శిస్తారు. పశ్చిమ జర్మనీలో ఆమ్స్టర్డామ్ ఇంటర్నేషనల్ అనే సంస్థ అయిన కార్యక్రమాలను ఏర్పాటు చేసిన్నది. గాటింగన్‌లో ఆయన కచేరీ జరుగుతుంది

ఉత్తర అమెరికాలో న్యూయార్క్‌లోని లిటరరీ లెక్చరల్ అసోసియేషన్ మంటపాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నది కెనడా కార్యక్రమాలలోకూడా సహకరిస్తున్నది అక్టోబర్ 16వ తేదీనాడు వాషింగ్‌టన్‌లో, 17న డెట్రాయిట్‌లో, 22న చికాగోలో, 23న టొరంటోలో 24న హూస్టన్‌లో, 30న సైరాక్యూస్‌లో కచేరీలకు ఏర్పాట్లు జరిగినవి కాన్ ఫ్రాన్సిస్కో లాస్ ఏంజిల్స్ టొరెన్స్, క్లీవ్‌లాండ్ నాష్‌విల్ పట్టణాలలో ఐక్యరాజ్య సమితిలో ఆయన కార్యక్రమాలకు ఇంకా తేదీల నిర్ణయం కాలేదు.

మంటపాల తమ నాలుగువారాల విదేశ పర్యటనలో వారంరోజులు యూరప్‌లోను మూడువారాలు అమెరికా దేశాలలోను గడుపుతారు

ఈ పర్యటనలో ఆయన పెంట ఏడు గురు వాద్యకారులు వెడుతున్నారు. ఈ వాద్యాలు ఎక్కువ భాగం శాస్త్రీయ సంగీతంలో వాడేవే తప్ప ఆధునిక పాశ్చాత్య సంగీతంలో వాడేవి కావు ఆ వాద్యాలు ఇవి. హార్మోనియం సితార్ ఫ్లూట్, పిటం క్లారినెట్ వ్యవధంగం తబలా

నేరుగా వేణుమాధవ్‌కూడా ఈ బృందంలో ఉన్నారు కె జ కృష్ణమూర్తి మేనేజరుగా ఉంటారు

మంటపాల అమెరికా పర్యటన సందర్భంగా ఆయన పాటల "గోల్డన్‌రికార్డ్" ఒకటి విడుదల చేయడానికి రికార్డింగ్ కంపెనీవారు అంగీకరించారు

ఇటు దారిలేదు

(3వ పేజీ తరువాయి)

జరిగిందంటే నేను ఈ లోకం నుండి వెళ్ళిపోతాను

"— — — —"

ఎవరు మాటాడటం లేదు!!

మనిషి జీవితం ఓడిపోయినప్పుడే జీవితానికి అర్థం తలుస్తుంది

ఈ రంగుల సమాజంలో— ఒకే రంగును మనం చూడలేము— అయితే రంగులు మార్చడం చేతనయిన వాళ్ళకే దక్కుతుంది.

పరిషల విషయాలు, ఇంకాకాలేజీ విషయాలు మాట్లాడినతరువాత ఆయన వెళ్ళిపోయాడు

మామూలు పరిష్కారమైపోయాయి

ఉమాపతి మొదటి శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు నేను రాజు ద్వితీయ శ్రేణిలో.

సభానికి ఉమాపతి ఇంకాస్తా చదివితే యూనివర్సిటీలో ర్యాంక్ వచ్చేవాడు.

ఒక రోజు నేను ఉమాపతి రూములో కూర్చున్నాను

విజయమ్మగారి వచ్చింది—

నన్ను అదో మాదిరంగా చూడసాగింది —ఆమె చేతిలో ఇన్విటేషన్ కార్డు ఉన్నాయి. కాని ఆమె వాడి బాగ్‌లోంచి ఒక ఇన్విటేషన్ కార్డు ఉమాపతికి ఇచ్చి "మీరు తప్పక వస్తారనుకుంటాను—" ఇంకా ఏమీ మాట్లాడకుండా వెళ్ళిపోయింది

నాకు తెలుసు అందులో ఏముంటుందో నేను మాట్లాడలేదు —

ఉమాపతి సంతోషంతో విప్పిచూసాడు

గుండె శరీరంనుంచి వేరైపోయినట్టని పించింది

—పూర్వస్మృతులు, బాటి నిడలు గుండెల గోడలపై పరిచున్నాయి. మైడియర్ ఉమాపతి.

నా పెళ్ళి ఇంకా వారం రోజులో... వరుడు... నీ కెందుకులే ... అయినా నువ్వు నామీద లేనిపోని ఆశలు కల్పించు నన్నావు—పెళ్ళికి వస్తావని ఆశిస్తా

—కొద్ది రోజులు గడిచాయి—

అందరు ఉమాపతిని అదోలా చూడసాగారు

—ఇంకా లాభం లేదని ఆత్మహత్య చేసుకున్నాడు.

నాకు తెలుసు ఇలా జరుగుతుందని ఎందుకంటే నేను అమె చేతిలో ఉమాపతి కన్న ముందుగా ఓడిపోయాను. నేను బ్రతుకు మీద ఆశతో బ్రతుకుతున్నాను ఉమాపతి నమ్మడు కావడంమూలాన ఇక్కడి నించి వెళ్ళిపోయాడు.

విజయ లాంటి వారి జీవితాలు ఊబి గుంటలు అటువెళితే ఎవరు తిరిగిరారు—:

నా లాంటి వాళ్ళకి మాత్రమే "ఇటు దారి లేదు" అనే బోర్డు స్పష్టంగా కనిపిస్తుంది.

మీకు ఏ కారణము వల్ల తలనొప్పి వచ్చినా అది ఒకే ఒక సారిడన్‌తో మటుమాయమై పోతుంది!

ఒకే ఒక సారిడన్ నొప్పిని త్వరగా పోగొట్టుతుంది. ఇంతేగాక, అందులో వున్న ప్రత్యేక పదార్థముల వలన, సారిడన్ తల నొప్పి, ఒంటి నొప్పి లేక పళ్ల పోటులతో పాటు కలిగే భారమును కూడ పోగొట్టును మరియు మీకు హాయి నవోత్సాహములను కలిగించును. అదే సారిడన్ ప్రత్యేకత!

సారిడన్